www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 27 అక్టోబర్ 2023 5 కాకినాడ

29న, నవంబర్ 5న అర్హతా పరీక్షలు

ప్రజాశక్తి-కాకినాడ

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో సంబంధిత యూనిట్ అధికారులకు ఆయా శాఖల వారీగా ప్రతిపాదించిన జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టులకు ఈ నెల 29న, నవంబర్ 5న క్వాలిఫైయింగ్ పరీక్ష నిర్వహించనున్నట్లు కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొఫిషియెన్సీ ఇన్ ఆఫీస్ ఆటోమేషన్ విత్ యూసేజ్ ఆఫ్ కంప్యూటర్ అండ్ అసోసియేటెడ్ సాఫ్ట్‌వేర్ అంశంలో ఆయా తేదీల్లో ఉదయం 10 గంటలకు కాకినాడ జెఎన్‌టియుకె ఇంజనీరింగ్ కళాశాల సిఎస్‌సి డిపార్ట్‌మెంట్‌లో ఈ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. అభ్యర్థులు శాఖా పరంగా జారీ చేసిన తమ లేటెస్ట్ ఫోటో ఐడెంటిటీ కార్డులతో ఈ పరీక్షకు హాజరు కావాలని తెలిపారు.

బకాయిలు రాక కష్టాల తాండవం

- రూ.10 కోట్లపైనే బకాయిలు పెండింగ్
- సుగర్ ఫ్యాక్టరీ కార్మికుల విలవిల
- పట్టించుకోని యాజమాన్యం
- స్పందించని పాలకులు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

కాకినాడ, అనకాపల్లి జిల్లాల సరిహద్దులో ఉన్న తాండవ సుగర్ చక్కెర పరిశ్రమ క్రషింగ్ నిలిపివేయడంతో ఇటు రైతులు ఆందోళనకు గురవుతుండగా భారీగా పేరుకుపోయిన బకాయిలు మూడేళ్లుగా విడుదల చేయకపోవడంతో అటు కార్మికులు తీవ్ర కలత చెందుతున్నారు. కార్మికులకు చెల్లించాల్సిన వేతనాలు, అలవెన్సులు, పిఎఫ్, ఇతర సొమ్ములు మొత్తంగా రూ.10 కోట్లపైనే ఇవ్వాల్సి ఉంది. 1956 నుంచి కో ఆపరేటివ్ తాండవ సుగర్ పరిశ్రమ క్రషింగ్ కొనసాగిస్తుంది. 2.60 లక్షల టన్నుల కెపాసిటీ గల ఈ పరిశ్రమ గరిష్టంగా 1.50 లక్షల టన్నుల వరకు చెరకును క్రషింగ్ చేసిన సంస్థ క్రమంగా క్రషింగ్‌ను తగ్గిస్తూ వచ్చింది. 2021లో చివరి సారిగా కేవలం 60వేల టన్నులు మాత్రమే క్రషింగ్ చేశారు. ప్రస్తుతం పరిశ్రమ మూతపడింది. సాంకేతికంగా అనకాపల్లి జిల్లా పరిధిలో పరిశ్రమ ఉంది. ఆ జిల్లాలో కోటఉరట్ల, నర్సీపట్నం, నాతవరం, పాయకరావుపేట, కాకినాడ జిల్లాలో తుని, రౌతులపూడి, కోటనందూరు, ప్రత్తిపాడు, తొండంగి మండలాలకు చెందిన దాదాపు 12 వేల మంది రైతులు చెరకును పండించి పరిశ్రమకు తోలే వారు.

బకాయిలు అందక...

2021 మార్చిలో క్రషింగ్ నిలిపివేసిన సంస్థ ఏడాది పాటు రైతులకు సుమారు రూ.10 కోట్లు వరకూ చెరకు బకాయిలు విడుదల చేయలేదు. పరిశ్రమ యాజమాన్యం ఎప్పుడు ఇస్తామనేది కూడా స్పష్టత ఇవ్వలేదు. ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా పట్టించుకోలేదు. దీంతో సిపిఎం, ఎపి రైతు సంఘాల నాయకులు రంగంలోకి దిగి దశలవారీగా పోరాటాలు సాగించారు. యాజమాన్యం దిగొచ్చే వరకూ ఉద్యమం చేశారు. ఎట్టకేలకు స్పందించి రైతుల బకాయిలను విడుదల చేశారు.

పరిశ్రమలో పని చేస్తున్న దాదాపు 500 మంది రెగ్యులర్, కాంట్రాక్టు కార్మికులకు ఇవ్వాల్సిన బకాయిలను మాత్రం నేటికీ ఇవ్వలేదు. ఒక్కొక్కరికీ నెలకు రూ.20 నుంచి రూ.25 వేలు వరకూ ఏడాది నుంచి 2 సంవత్సరాలు వరకూ బకాయిలు ఉన్నాయి. ఇలా సుమారు రూ.10 కోట్లపైనే వేతన బకాయిలు రావాల్సి ఉందని కార్మికులు తెలిపారు.

పూట గడవని కార్మికులు

తాండవ సుగర్ పరిశ్రమ మూతపడటంతో కార్మికుల పాడికి పూర్తిగా గండి పడింది. ఏళ్ల తరబడి ఇదే పరిశ్రమలో పని చేసిన అనేక మంది కార్మికులకు ఇప్పుడు ఎటువంటి పని దొరక్క కుటుంబ పోషణ కష్టంగా మారింది. అప్పులు చేసి పోషించుకునే పరిస్థితి నెలకొనడంతో వారి ఆవేదన వర్ణనాతీతంగా మారింది. పెరిగిన ధరలతో పొట్ట పూట గడవడం కష్టంగా మారిందని బాధ పడుతున్నారు. ఈ నేపథ్యంలో పరిశ్రమ భారీగా బకాయిలు పెట్టడంతో అప్పులు పుట్టక పరిస్థితి మరీ దయనీయంగా మారిందని చెబుతున్నారు. ప్రభుత్వం, పాలకులు స్పందించి పెండింగ్ బకాయిలను ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని, అలాగే తిరిగి పరిశ్రమ కార్యకలాపాలను ప్రారంభించి ఆదుకోవాలని కార్మికులంతా కోరుతున్నారు.

బకాయిలు వెంటనే విడుదల చేయాలి

ఏడాది నుంచి రెండేళ్ల పాటు పరిశ్రమ నుంచి కార్మికులకు బకాయిలు ఇంకా చెల్లించలేదు. పరిశ్రమ క్రషింగ్‌ను నిలిపివేయడంతో అనేకమందికి నేటికీ ఉపాధి దొరకలేదు. ఏ పనీ చేయలేక అప్పులు పుట్టక ఆకలి బాధలతో అలమటిస్తున్నారు. పరిశ్రమ యాజమాన్యం తక్షణమే స్పందించి బకాయిలను విడుదల చేసి పరిశ్రమను పునరుద్ధరించి కార్మికులను, రైతులను ఆదుకోవాలి.

- కెవి.రమణ, కార్మికుడు, తుని

నేడు ఓటరు ముసాయిదా జాబితా ప్రచురణ

ప్రజాశక్తి-కాకినాడ

ఓటరు జాబితా రూపకల్పనలో భాగంగా గురువారం ముసాయిదా ఓటరు జాబితా ప్రచురిస్తామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కృతికా శుక్లా అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లాలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ రెవెన్యూ ఎన్నికల అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ప్రత్యేక సంక్షిప్త సవరణ–2024 రూపకల్పనలో భాగంగా జిల్లాలో జరుగుతున్న కార్యకలాపాలు, ఇవిఎంల తొలి దశ తనిఖీ వంటి అంశాలను కలెక్టర్ రాజకీయ పార్టీ ప్రతినిధులకు వివరించారు. 2024–జనవరి 5న తుది ఓటరు జాబితా ముద్రించనున్నట్లు ఆమె తెలిపారు. తొలి దశ ఇవిఎం తనిఖీ ప్రక్రియ ఈ నెల 16 నుంచి కాకినాడ అంబేద్కర్ భవన్‌లో ప్రారంభమైయిందని ఇప్పటివరకు 50 శాతం ఇవిఎంల తనిఖీ పూర్తయిందన్నారు. ఇరా రాజకీయ పార్టీ ప్రతినిధులు పర్యవేక్షణలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు మధ్య ఈ తనిఖీ ప్రక్రియ అంతా సవ్యంగా సాగుతుందని, నవంబర్ 10 నాటికి ఈ ప్రక్రియ పూర్తిచేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్‌ఒ కె.శ్రీధర్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులు రాఘురి వెంకటేశ్వరరావు (వైసిపి), చోడిశెట్టి రమేష్ బాబు (బిజెపి), గదులు సాయి బాబా(టిడిపి), ఆకుల వెంకట రమణ(బిఎస్‌పి), సబ్బారావు అప్పారావు(బిఎస్‌పి), అతికంశెట్టి సత్యనారాయణ రావు (ఆప్), కలెక్టరేట్ ఎన్నికల డిటి ఎం.జగన్నాథం పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

పోలీస్ అధికారులతో ఎస్‌పి సమీక్ష

ప్రజాశక్తి-కాకినాడ

జిల్లా పోలీసు కార్యాలయంలో పెద్దాపురం, కాకినాడ సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో ఎస్‌పి ఎస్.సతీష్ కుమార్ గురువారం నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ నేరాల నియంత్రణ కోసం తీసుకోవాల్సిన చర్యలపైన, ప్రాధాన్యత క్రమంలో నిర్వహించాల్సిన అంశాలపైన, మహిళా ఫిర్యాదులపై సత్వరమే స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించారు. తప్పిపోయిన బాలికల విషయాల్లో త్వరితగతిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వారి ఆచూకీ తెలుసుకుని వారి తల్లిదండ్రులకు అప్పగించాలన్నారు. బాధితులతో మాట్లాడేటప్పుడు మర్యాదపూర్వకంగా మాట్లాడాలని, దర్యాప్తు అంశాలలో అలసత్వం ఉండకూడదని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన కోసం ప్రతి ఒక్క అధికారీ బాధ్యతతో ఉద్యోగ నిర్వహణ చేయాలన్నారు. రహదారి ప్రమాదాల నివారణ కోసం ఇప్పటివరకు జిల్లావ్యాప్తంగా గుర్తించిన బ్లాక్ స్పాట్ల వద్ద ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రేవ్ కేసుల్లో తప్పనిసరిగా ముద్దాయిలకు శిక్షలు పడేలా చర్యలు ఉండాలని ఎస్పి అధికారులకు సూచించారు. నిందితులకు శిక్ష, బాధితులకు న్యాయం జరగాలంటే నేరం జరిగాక ఘటనా స్థల పరిశీలన, సాక్ష్యాధారాలు సేకరణ, కేసు నమోదు, నిందితుల అరెస్టు, దర్యాప్తు, ఛార్జిషీటు దాఖలు, స్పీడ్ కోర్ట్ ట్రయిల్స్ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో అధికారులకు ఎస్‌పి దిశా నిర్దేశం చేశారు.

అధికారులతో మాట్లాడుతున్న ఎస్‌పి

చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కాకినాడ

జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చెకుముకి సైన్స్ సంబరాలను జయప్రదం చేయాలని కాకినాడ ఆర్జెడి జి.నాగమణి సూచించారు. చెకుముకి 2023 చెకుముకి సైన్స్ సంబరాల పోస్టర్‌ను ఆర్‌జెడి జి.నాగమణి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్‌జెడి నాగమణి మాట్లాడుతూ అన్ని పాఠశాలలు ఈ సైన్స్ సంబరాలు జయప్రదం కావడానికి సహకరించాలన్నారు. తద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించేందుకు సహకరించాలని కోరారు. జెవివి జిల్లా అధ్యక్షుడు కెఎంఎంఆర్.ప్రసాద్ మాట్లాడుతూ ఈ పరీక్ష జూనియర్ (6, 7 తరగతులకు), సీనియర్స్ (8, 9, 10) స్థాయిల్లో పాఠశాల స్థాయి నవంబరు 10న, మండల స్థాయి నవంబరు 30న, జిల్లా స్థాయి డిసెంబరు 17న కిర్లంపూడిలో జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక కాకినాడ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.శ్రీరామారావు, చెకుముకి కన్వీనర్ వర్మ, జిల్లా కార్యదర్శులు బివివి.సత్యనారాయణ, ఎం.రామకష్ణ, ఎన్‌వి.పద్మావతి, కె.ఈశ్వరరావు, సర్వ శిక్షాభియాన్ అధికారి చామంతి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

'పేదల పొట్ట కొడుతున్న ఎంఎల్‌ఎ ద్వారంపూడి'

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ పెద్ద మార్కెట్‌లో ఎన్నో ఏళ్లుగా చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవనం గడుపుతున్న పేదదల పాధిని ఎంఎల్‌ఎ ద్వారంపూడి దెబ్బకొట్టి తను అనుచరులకు లబ్ధి చేకూరిస్తున్నారని సిటీ మాజీ ఎంఎల్‌ఎ వనమాడి ఆరోపించారు. పెద్ద మార్కెట్లో నెలకొన్న సమస్యలపై గురువారం కొండబాబు వ్యాపారస్తులతో సమావేశమయ్యారు. మార్కెట్లో నెలకొన్న పలు సమస్యలను వ్యాపారస్తులు కొండబాబు దృష్టికి తీసుకువచ్చారు. 1930లో నిర్మించిన పెద్ద మార్కెట్ గోడను ఎంఎల్‌ఎ అనుచరులు పగలకొట్రాని చెప్పారు. రోడ్డున అనుకుని వ్యాపారాలు చేసుకుంటూ అనేక కుటుంబాలు జీవనం కొనసాగిస్తుండగా, మార్కెట్ సమస్య కోర్టులో ఉండగా మున్సిపాలిటీ నుంచి ఎటువంటి అనుమతి లేకుండా కోర్టు ఉత్తర్వులు ఉల్లంఘించి బ్రిటిష్ కాలంలో నిర్మించిన మార్కెట్ గోడను కాకినాడ ఎంఎల్‌ఎ ద్వారంపూడి ప్రధాన అనుచరుడు డేగల శ్రీరామ్ తొలగించాడన్నారు. దీని కారణంగా ఎన్నో ఏళ్లుగా రోడ్డుకి అనుకునే వ్యాపారం నిర్వహించుకుంటున్న పలు కుటుంబాలు ఉపాధి కోల్పోయినట్టు చెప్పారు. పెద్ద మార్కెట్‌లో గంజాయి బ్యాచ్ పెరిగిపోయిందరన్నారు. వ్యాపారస్తులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వ్యాపారులు దేవర మహేష్, ఇర్రి సుధాకర్, గిద్దా శేఖర్, టేకుమూడి సుబ్బారావు, రాము, సన్నీబాబు, నిమ్మకాయల శ్రీను, బూరయ్య, నాగరాజు, గడ్డి సత్యనారాయణ, కొండ, అడపా గోపాలకృష్ణ, గండిమేను రాము, మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, ఒమ్మి బాలాజీ, చింతలపూడి రవి, బంగారు సత్యనారాయణ, రెడ్నం సత్తిబాబు, కోడూరు పెద్ద, అమలకంటి బలరాం పాల్గొన్నారు.

మార్కెట్‌లో పర్యటిస్తున్న వనమాడి

జగనన్న సురక్షతో మెరుగైన వైద్య సేవలు

జిల్లాలోని పలు ప్రాంతాల్లో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

గండేపల్లి గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంఎల్‌ఎ జ్యోతుల చంటిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి, ప్రజల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని వైద్య శిబిరంలో సేవలందిస్తున్నారన్నారు. పేదలకు అందిస్తున్న సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి సచివాలయంలోనూ ఆరోగ్యానికి సంబంధించిన పరీక్షలు ప్రజలకు నిర్వహించి, సంబంధిత వ్యాధులకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శీలామంతుల వీరబాబు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు ఒబిన్ని వీరబాబు, కందుల చిట్టిబాబు, అడబాల రామాంజనేయులు, ఎంపిడిఒ వెంకటరామన్, తహాశీల్దారు కెవివి సత్యనారాయణ, ఇఒపిఆర్‌డి మూర్తి, మెడికల్ ఆఫీసర్ సౌమ్య, కార్యదర్శి పోతుల శిరీష పాల్గొన్నారు. **జగ్గంపేట రూరల్** వైఎస్‌ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జెసిఎస్ జిల్లా కో ఆర్డినేటర్ ఒమ్మి రఘురామ్ మండలంలోని మామిడాడలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా జగనన్న ఆలోచనా విధానం నుంచి పుట్టిన అద్భుతమైన పథకం జగనన్న ఆరోగ్య సురక్షా అని స్పష్టం చేశారు. వైద్యులను అడిగి వైద్య సేవలు అందుతున్న తీరును, స్పెషలిస్టులకు రిఫర్ చేసిన కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగులకు మందులు పంపిణీ చేశారు. గర్భిణులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ వసంత్ కుమార్, మామిడాడ సర్పంచ్ కర్రి శ్రీను తదితరులు పాల్గొన్నారు. **తాళ్లరేవు** ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపిపి రాయుడు సునీత అన్నారు. కోరంగి పంచాయతీ పాత కోరంగిలో గురువారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 480 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రాథమిక పాఠశాలలో సర్పంచ్ పెయ్యల మంగేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపిపి రాయుడు సునీత, జెడ్‌పిటిసి డి.సామ్యూల్ సాగర్ హాజరయ్యారు. పంచాయతీ కార్యదర్శి పి.రామరాజు పర్యవేక్షణలో వైద్యులు జయ భార్గవి, ఈశ్వర్ కుమార్, మరో నలుగురు వైద్య నిపుణులు 480 మందిని పరీక్షించారు. అనంతరం రోగులకు ఉచితంగా మందులు, గర్భిణులకు పౌష్టికాహార కిట్లను నేతలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు పోతుల రత్నకుమారి, పాలెపు పోసియ్య, నాయకులు కొపనాతి నాగరాజు, కామాడి భైరవమూర్తి, రొక్కం లోవరాజు, దడాల పండు, సీలం బాలకష్ణ పాల్గొన్నారు. **రౌతులపూడి** మండలంలోని గిడజాంలో ఎంపిడిఒ గోవింద్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 400 మంది రోగుకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్యాధికారి, కె.రాజాజీ, సౌందర్య, ఎం.విశ్వనాథ్, వీరేంద్ర పాల్గొన్నారు.

గండేపల్లిలో..

జగ్గంపేట రూరల్‌లో..

వైద్య సేవలకు కాంట్రాక్టు నియమకాలు

ప్రజాశక్తి-కాకినాడ

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిధిలోని ఎయిడ్స్ నియంత్రణ విభాగంలో వివిధ రకాల పోస్టులను ఏడాది కాలపరిమితితో కూడిన కాంట్రాక్టు విధానంలో భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు జిల్లా లెప్రసి, ఎయిడ్స్, క్షయ శాఖాధికారి డాక్టర్ ఆర్.రమేశ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నియమకాల్లో మెరిట్ రోస్టర్, రిజర్వేషన్ విధానం ప్రకారం జరుగుతాయన్నారు. ఎఆర్‌టి డాక్టర్లు-01, స్టాఫ్ నర్సు-01, ఎఆర్‌టి కౌన్సిలర్లు, ఎ.ఆర్.టి ఫార్మసిస్టు, ఎఆర్‌టి డాటా మేనేజర్, ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగాలకు నియమకాలు చేపడుతున్నట్టు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 27 నుంచి దరఖాస్తు, విద్యార్హతలు, ఖాళీల వివరాల కోసం https://eastgodavari.ap.gov.in, https://kakinada.ap.gov.in, https://konaseema.ap.gov.in వెబ్ సైట్స్‌ను సందర్శించాలని సూచించారు. జనరల్ కేటగిరీ అభ్యర్థులకు ధరఖాస్తు రుసుము రూ.250 లు డిస్టిక్ ఎయిడ్స్ ప్రివెన్షన్ కంట్రోల్ కమిటీ, కాకినాడ పేరు మీద డిడి. తీసుకుని దరఖాస్తుతో పాటు జతపరచి ఇవ్వలన్నారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి వికలాంగులకు ఫీజు మినహాయించినట్టు చెప్పారు. పూర్తి చేసిన దరఖాస్తులను 31.10.2023 సాయంత్రం 05:00 గంటలలోపు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలోని లెప్రసీ, ఎయిడ్స్ అండ్ క్షయ నివారణా శాఖాధికారి కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

నేడు పనసపాడులో 'బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

మండలంలోని పనసపాడు గ్రామంలో 27వ తేదీ శుక్రవారం 'బాబు ష్యూరిటీ...భవిష్యత్తుకు గ్యారంటీ' పేరుతో నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహిస్తున్నట్టు పెద్దాపురం ఎంఎల్‌ఎ నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని సమన్వయ కమిటీ సభ్యులు, మండల కమిటీలు, అనుబంధ కమిటీలు నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జిలు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులకు ఈ సమావేశం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఉదయం 9 గంటలకు సామర్లకోట రూరల్ మండలం పనసపాడు గ్రామంలోని విజయ సత్తెమ్మతల్లి ఆలయం వద్దకార్యక్రమం, ఓటర్ వెరిఫికేషన్‌పై చర్చించడానికి పెద్దాపురం నియోజకవర్గ విస్తత స్థాయి సమావేశం జరుగుతుందని ఎంఎల్‌ఎ తెలిపారు. నియోజకవర్గ నాయకులు, సమన్వయ కమిటీ సభ్యులు, మండల కమిటీలు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌ఛార్జీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, బూత్ స్థాయి కార్యకర్తలందరు హాజరు కావాలని ఎంఎల్‌ఎ కోరారు.

కార్టూ'నిజం'

భవిష్యత్ ఆశ చూపించి వర్తమానంలో అడుక్కు తినేలా..చేస్తున్నార్రా..!!

సివిల్ రైట్స్ డే సక్రమ అమలుకు చర్యలు

ప్రజాశక్తి-కాకినాడ

కాకినాడ డివిజన్ పరిధిలోని ఎస్‌సి, ఎస్‌టి సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా కృషి చేయడంతో పాటు డివిజన్ స్థాయిలో సివిల్ రైట్స్ డేను సక్రమంగా నిర్వహించేందుకు చర్యలు చేపడతామని కాకినాడ ఆర్‌డిఒ ఈట్ల కిషోర్ అన్నారు. గురువారం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో రెవెన్యూ, పోలీస్, వైద్య ఆరోగ్యం, సాంఘిక సంక్షేమం, కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ శాఖల అధికారులతో కలిసి ఆర్‌డిఒ కిషోర్ అధ్యక్షతన డివిజన్ స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాకినాడ డిఎస్‌పి కె.మురళీకృష్ణారెడ్డితో పాటు జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డోకుబుర్ర భద్రం, బండి వీరలింగేశ్వరరావు, పిల్లి జ్యోతి, జి.త్రినాథ్‌దేవ్, డివిజన్ స్థాయి కమిటీ సభ్యులు ఇతర అధికారులు హాజరయ్యారు. తొలుత నమోదైన కేసులు, వాటి పురోగతి, బాధితులకు సహాయం పంపిణీ, ఉపాధి కల్పన, కుల ధ్రువీకరణ పత్రాల మంజూరు, గత సమావేశంలో తీర్మానించిన అంశాలకు చేపట్టిన చర్యలు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ కిషోర్ మాట్లాడుతూ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా డివిఎంసి సమావేశం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. కాకినాడ డివిజన్‌లో ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న కేసులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన బాధితులకు సత్వర సహాయం అందజేస్తామన్నారు. డివిజన్ స్థాయిలో ఎస్‌సి, ఎస్‌టిల్లో ఉన్న సాంఘిక అసమానతలపై అవగాహన కల్పించే నిమిత్తం సివిల్ రైట్స్ డేను సక్రమంగా నిర్వహించేందుకు డివిజన్ పరిధిలో ఉన్న రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టాలని ఆర్‌డిఒ ఆదేశించారు. కుల ధ్రువీకరణ పత్రాలు జారీలో జాప్యం లేకుండా ఆయా మండల తహసీల్దార్లు కృషి చేయాలన్నారు. ఇందుకు రెవెన్యూ, పోలీస్ ఇతర శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆయన అధికారులకు సూచించారు. డివిజన్ స్థాయి సభ్యులు లేవనెత్తిన అంశాల పరిష్కారానికి సంబంధిత అధికారులు తగు చర్యలు చేపడతామని ఆర్‌డిఒ తెలిపారు. కాకినాడ డిఎస్‌పి కె.మురళీకృష్ణా రెడ్డి మాట్లాడుతూ డివిజన్ పరిధిలో మానిటరింగ్ కమిటీ సభ్యులు తమ దృష్టికి తీసుకొచ్చిన వివిధ సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు సిద్ధమటపు రాజు, బోనగిరి బాల భద్రరావు, కాటూరి కొండబాబు, మాసగిరి రాంబాబు కాకినాడ, తుని, పెద్దాపురం సహాయ సాంఘిక సంక్షేమ అధికారులు, కాకినాడ డివిజన్ పరిధిలో ఉన్న వివిధ మండలాల తహసీల్దార్లు, తదితరులు హాజరయ్యారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ

28న భీమేశ్వరాలయం మూసివేత

సామర్లకోట రూరల్ : చంద్రగ్రహణం పురస్కరించుకుని ఈ నెల 28వ తేదీ శనివారం సాయంత్రం 4 గంటల నుంచి 29వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు పంచారామక్షేత్రం భీమేశ్వరాలయం మూసివేస్తున్నట్టు ఆలయ ఇఒ డి.నాగమల్లేశ్వరరావు తెలిపారు. చంద్రగహణం సందర్భంగా ఆలయం మూసివేస్తున్నామని, ఆదివారం ఉదయం 9 గంటలను సంప్రోక్షణ అనంతరం ఆలయాన్ని తెరుస్తామన్నారు.

'ప్రజల హృదయాల్లోనే చంద్రబాబు'

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు స్థానం ప్రజల హృదయాల్లో గుడి కట్టుకుని ఉందని, జగన్ ప్రభుత్వం అవలంబిస్తున్న విధ్వంసకర విధానాలతో రాష్ట్రం అధిగతి పాలైందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి, కాకినాడ రూరల్ మాజీ ఎంఎల్‌ఎ పిల్లి అనంతలక్ష్మి అన్నారు. చంద్రబాబు అరెస్ట్, రిమాండ్‌కు నిరసనగా పార్టీ శ్రేణులతో కలసి వలసపాకలలోని తమ స్వగృహంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి నాలుగున్నరేళ్లలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని విమర్శించారు. సైకో జగన్ పోతేనే సామాన్యుడు బ్రతకడానికి వీలవుతుందని అన్నారు. ఉమ్మడి, అనంతరం విభజిత ఆంధ్రప్రదేశ్‌ను సంక్షోభం నుంచి బయట రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లిన గొప్ప విజన్ కలిగిన నాయకుడు చంద్రబాబు అన్నారు. చంద్రబాబుపై పెట్టిన అక్రమ కేసుల్లో ఏ ఒక్కటీ నిరూపించలేరని తేల్చి చెప్పారు. తమ అధినేతపై, పార్టీ నాయకులపై ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటామని చెప్పారు.

నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

నేరాలు ఘోరాలు

భార్య గొంతు కోసిన భర్తకు రిమాండ్

ప్రజాశక్తి ఆత్రేయపురం

అర్థరాత్రి సమయంలో భార్యతో వాగ్వాదం పెట్టుకుని చాకుతో గొంతు కోసి పరారైన భర్తను పోలీసుల అరెస్టు చేసి కొత్తపేట కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారని ఎస్ఐ బివి.కిరణ్‌కుమార్ తెలిపారు. బొబ్బర్లంకకు చెందిన బత్తుల ప్రేమజ్యోతి(25)ని ఆమె భర్త బత్తుల గంటయ్య బుధవారం గొంతు కోసి పరారైన విషయం విదితమే. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుని గురువారం అరెస్టు చేసి కోర్టుకు తరలించారు.

ఐదు గ్యాస్ సిలిండర్లు స్వాధీనం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలోని శ్యామలా సెంటర్లో ఉన్న విజయ అమృత హోటల్‌లో నిబంధనలకు విరుద్ధంగా వినియోగిస్తున్న ఐదు గృహ సిలిండర్లను విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గురువారం హోటల్‌ను తనిఖీ చేయగా వీటిని గుర్తించామనివిజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కె.కుమార్ తెలిపారు. 5 సిలిండర్లను స్వాధీనం చేసుకుని హోటల్ నిర్వాహకులు రాయుడు రాంబాబుపై కేసు నమోదు చేశామని తెలిపారు. అలాగే స్టాంపు లేని తూకం యంత్రాన్ని వినియోగిస్తున్న నేపథ్యంలో లీగల్ మెట్రాలజీ అధికారులు మరో కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ డోమెస్టిక్(గృహ) సిలిండర్ల వినియోగంలో అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో కార్యాలయ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, జియాలజిస్ట్ లక్ష్మినారాయణ, కానిస్టేబుల్స్ లోవకుమార్, కిషోర్ మరియు రెవెన్యూ, సివిల్ సప్లయ్స్ అధికారులు పాల్గొన్నారు.

వృద్ధునిపై పోక్సో కేసు

ప్రజాశక్తి - రాజానగరం

బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వృద్ధునిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. ఈ ఘటన కొంతమూరు శానిటోరియంలోని చెంచు కాలనీలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు స్థానిక చెంచు కాలనీలో ఒక కుటుంబం ఉంటుంది. తండ్రి సిగరెట్లు తీసుకుని రమ్మనడంతో చిన్నారి స్థానికంగా ఉన్న కిరాణా కొట్టుకు పంపించాడు. అదే ప్రాంతానికి చెందిన 70 ఏళ్ల వృద్ధుడు బాలికకు చాక్లెట్లు ఇచ్చి ఎవరూ లేనిచోటుకు తీసుకెళ్లాడు. తర్వాత బాలిక బట్టలు ఒక్కొక్కటిగా తీయమని చెప్పి అసభ్యకరంగా వ్యవహరించాడు. భయంతో బాలిక పారిపోయి విషయాన్ని తల్లిదండ్రులకు వివరించింది. వెంటనే బాలిక బంధువులు, ఇరుగు పొరుగువారు ఆ వృద్ధుడికి దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. దీనిపై ఎస్ఐ సుధాకర్ పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేశారు.

వరకట్నం వేధింపులతో మహిళ మృతి

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణంలోని యువ నగర్‌లో వరకట్నం వేధింపులకు తట్టుకోలేక వివాహిత ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ముమ్మిడి వరానికి చెందిన వడగన సత్యనారాయణ, ఆదిలక్ష్మి కుమార్తె ధూళిపూడి శాంతిమేరీకుమారి(23)కి, ధూళి పూడి శివశంకర్‌కు 2020లో వివాహం జరిపించారు. ఈ సమయంలో కొంత మొత్తాన్ని కట్నంగా ఇచ్చారు. అయినప్పటికీ అదనపు కట్నం కోసం వేధించడంతో ఆమె బుధవారం ఉరివేసుకుంది. ఆమెను కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మతి చెందింది. ఆమెకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఆమె తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు రామచంద్రపురం ఎస్ఐ సురేష్ కేసు నమోదు చేశారు.

అనుమానాస్పద స్థితిలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు మృతి

ప్రజాశక్తి-రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణంలోని అఫీషియల్ కాలనీలో అనుమానాస్పద స్థితిలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు మృతి చెందాడు. అఫీషియల్ కాలనీలో నివసిస్తున్న రిటైర్డ్ ఉపాధ్యాయుడు గోమసూరి సాంబశివరావు(75) తన ఇంట్లో మంచంపై మతి చెంది ఉన్నాడు. అతని కోడలు కృష్ణవేణి బుధవారం ఊరికి వెళ్లి గురువారం వచ్చేసరికి సాంబశివరావు మృతి చెంది ఉండడం గమనించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అతని కుమారుడు శ్రీనివాసాచారి పరారీలో ఉన్నాడు. అతని ఫోన్ కూడా స్విచ్ఛాఫ్ రావడంతో పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

ప్రజాశక్తి - మండపేట

జిల్లాలో మైక్రో అండ్ స్మాల్ మీడియం ఎంటర్ ప్రైజస్ పథకం కింద ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను అన్ని విధాల ప్రోత్సహిస్తామని కలెక్టర్ హిమాన్షు శుక్లా అన్నారు. గురువారం రాయవరం మండలం మాచవరంలో మహాలక్ష్మి పప్పుధాన్యాల ప్రాసెసింగ్ క్లస్టర్ సెంటర్‌లో జరుగుతున్న పనులను జిల్లా పరిశ్రమ శాఖ అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విడివిడిగా పప్పు ధాన్యాలు ప్రాసెసింగ్ మూలంగా ఆశించిన గిట్టుబాటు ధరలు లభించక పోవడంతో సుమారు 15 మంది ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు సామూహికంగా నాణ్యమైన ఉత్పత్తుల ద్వారా మంచి గిట్టుబాటు ధరలు పొందే విధంగా మైక్రోస్మాల్ మీడియం ఎంటర్ ప్రైజస్‌లో భాగంగా ఒక క్లస్టర్ యూనిట్‌ను నెలకొల్పేందుకు ముందుకు వచ్చారన్నారు. దీనికి అనుమతులు కూడా పొందారన్నారు. ఇప్పటికే యూనిట్ సివిల్ వర్కులు దాదాపు పూర్తి చేశారన్నారు. ఈ పథకం కింద రూ.15 కోట్లతో కామన్ ఫెసిలిటేషన్ క్లస్టర్ ప్రాజెక్టు మంజూరైందన్నారు. అందులో పది శాతం రాష్ట్ర ప్రభుత్వం, పది శాతం లబ్ధిదారులు, మిగిలిన 80 శాతం కేంద్ర ప్రభుత్వం గ్రాంట్‌గా సమకూ ర్చిందన్నారు. క్లీనింగ్, ప్రాసెసింగ్, ప్యాకింగ్, ప్రామాణికమైన నాణ్యమైన రీతిలో పప్పు ధాన్యాలు తయారవుతాయని తెలిపారు. బెంగుళూరులో ప్రాసెసింగ్ సెంటర్ మిషనరీ పరిశీలన చేసిన అనంతరం వీటిని ఇక్కడ అమరుస్తారన్నారు. ఒక నెల వ్యవధిలో ఈ క్లస్టర్ ద్వారా పప్పు ధాన్యాలు ప్రాసెసింగ్ జరిగి ఉత్పత్తులు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రెసిడెంట్ ఈశ్వర్ రెడ్డి, వైసిపి రైతు విభాగం కార్యదర్శి కొవ్వూరి త్రినాథ్‌రెడ్డి, క్లస్టర్ డైరెక్టర్లు, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ పికెపి.ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్ శివరాం ప్రసాద్, చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు రాజు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పప్పుధాన్యాల ప్రోసెసింగ్ క్లస్టర్ పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ హిమాన్షుశుక్లా

పలువురికి ముఖ్యమంత్రి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సిఎం జగన్ మోహన్ రెడ్డి ఔదార్యంతో పలురు అర్జీదారులకు తక్షణ ఆర్థిక సాయం అందింది. రు.5.50 లక్షల మేర చెక్కులను పంపిణీ చేవారు. గురువారం జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రిని సాయం కోసం పలువురు అర్జీలు అందించారు. వారి సమస్యలను తెలుసుకున్న ముఖ్యమంత్రి తక్షణం వారిని ఆదుకోవాలని కలెక్టర్ మాధవీలతను ఆదేశించారు. దీంతో గురువారం సాయంత్రం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అర్జి దారులకు చెక్కులను కలెక్టర్ పంపిణీ చేశారు. మొత్తం ఆరుగురికి రూ.5.50 లక్షల మేర తక్షణ ఆర్థిక సాయం అందించామన్నారు. ధవళేశ్వరానికి చెందిన బాలకృష్ణ ఈ ఏడాది డిసెంబర్ 10 నుంచి 18 వరకు మలేషియాలో జరిగే వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు అర్హత సాధించాడు. వీటిలో పాల్గొనేందుకు ప్రయాణ ఖర్చు, ఇతర ఖర్చుల కోసం రూ.2.50 లక్షల ఆర్థిక సాయం కోసం సిఎంను అభ్యర్థించారు. ఈ మేరకు స్పందించిన ముఖ్యమంత్రి అల్ ది బెస్ట్ చెపుతూ సాయం అందించారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అన్నవరం గ్రామానికి చెందిన పెయ్యాల బాబూరావు అనే అంధునికి రూ.లక్ష, మల్కిపురం మండలం, గుడపల్లి గ్రామానికి చెందిన రాపాక వెంకట సూర్య నారాయణకు రు.25 వేలు, పి. గన్నవరం మండలం, వాడపల్లికి చెందిన దాకే చంద్ర ఫణి కుమార్‌కు రూ.1 లక్షల చెక్కు అందించారు. తండ్రిని కోల్పోయి అనాథగా మిగిలిన పెనుగొండ మండలం పెనుగొండ గ్రామానికి చెందిన కె.లక్ష్మీకుమారికి రూ.50 వేలు అందించి, ఉద్యోగం కోసం పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్‌కు సిఫార్సు చేశారు. నల్లజర్ల మండలం పోతవరం గ్రామానికి చెందిన షేక్ అబ్దుల్ ఖాదర్‌కు రూ.25వేలు అందించారు. నల్లజర్ల మండలం పోతవరం గ్రామానికి చెందిన తోట ఇంద్ర కుమారి ఇంటి స్థలం పట్టా కోసం అభ్యర్ధన చేశారని, ఈ మేరకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

అర్జీదారునితో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి జగన్

తాళ్లూరు సర్పంచ్‌పై విఆర్ఓ ఆగ్రహం

ప్రజాశక్తి-గండేపల్లి

తాళ్లూరు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో విఆర్ఓ సుబ్బారావు తనపై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు గ్రామ సర్పంచ్ శేలామంతుల వీరబాబుపై ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఇటీవల జగనన్న రీసర్వే పూర్తయినందున దానికి సంబంధించి పట్టాదారు పాస్ బుక్కులు వచ్చాయనే సమాచారం కూడా తనకు తెలియజేయలేదని సర్పంచ్ చెప్పారు. తాళ్లూరులో జగనన్న సురక్ష కార్యక్రమంలో పాస్ పుస్తకాలు చూసి తనకు సమాచారం ఇవ్వలేదేమిటని ప్రశ్నిస్తే నేను మీకు చెప్పేది ఏమిటని విఆర్ఓ కేకల వేశారని చెప్పారు. ఇన్‌ఛార్జి విఆర్ఓగా తాళ్లూరులో విధులు నిర్వహిస్తున్న ఆయన తాను టిడిపి సర్పంచ్ అయినందువల్ల కనీస గౌరవం ఇవ్వకపోగా, ప్రజల గురించి నేను ఏ పని చెప్పినా చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.

విఆర్ఓపై తహశీల్దారుకు ఫిర్యాదు చేస్తున్న సర్పంచ్

ఘనంగా జక్కంపూడి గణేష్ రిసెప్షన్

ముఖ్యఅతిథిగా హాజరైన ముఖ్యమంత్రి జగన్
పలువురు సినీ, రాజకీయ ప్రముఖుల హాజరు

ప్రజాశక్తి - రాజానగరం

రాజానగరం ఎంఎల్ఎ జక్కంపూడి రాజా సోదరుడు గణేష్, సుకీర్తిల వివాహ రిసెప్షన్ కార్యక్రమం దివాన్ చెరువు డిబివి.రాజు లేఅవుట్‌లో గురువారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సిఎం జగన్మోహన్‌రెడ్డి ముఖ్యఅతిథిగా వచ్చి వధూవరులను ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులతో కొద్దిసేపు ముచ్చటించారు. రాష్ట్ర మంత్రులు తానేటి వనిత, అంబటి రాంబాబు, దాడిశెట్టి రాజా, పినిపే విశ్వరూప్, కారుమూరి నాగేశ్వరరావు, రోజా, మాజీ మంత్రి కురసాల కన్నబాబు, రఘునాథరాజు, రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎంపీలు చింతా అనురాధ, వంగా గీతా, భరత్ రామ్, మహిళా చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ, శాసనమండలి చైర్మన్ మోషన్ రాజు, ఎంఎల్‌సిలు తోట త్రిమూర్తులు, వంకా రవీంద్రనాథ్, కావూరు శ్రీనివాస్, ఎంఎల్ఎ తలారి వెంకట్రావు, కొండేటి చిట్టిబాబు, ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాస్ నాయుడు, సత్తి సూర్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. సినీ ప్రముఖులు రాంగోపాల్ వర్మ, సుమన్, హీరో విశ్వక్‌సేన్ తదితరులు రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. యసస్వి కొండేపూడి మ్యూజిక్ బ్యాండ్ లైవ్ పెర్ఫార్మెన్స్, సింగర్ సాయిశిల్ప, యాంకర్ బిగ్ బాస్ ఫేమ్ దీప్తి నల్లమోతు, మిమిక్రీ రాజు లైవ్ పెర్ఫార్మెన్స్, గోవింద్ డ్యాన్స్ టీమ్ లైవ్ పెర్ఫార్మెన్స్, పలు సంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పిల్లలకు జైంట్ వీల్, రంగుల రాట్నం వంటి వినోదాత్మక మైన ఏర్పాట్లు చేశారు. కేరళ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

నూతన వధూవరులతో ముఖ్యమంత్రి, మంత్రులు, జక్కంపూడి కుటుంబ సభ్యులు

ఇంటింటికి కరపత్రాల పంపిణీ

ప్రజాశక్తి - దేవరపల్లి

దేవరపల్లి మండలం యర్నగూడెంలో బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా కరపత్రాల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాలపురం నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ మద్దిపాటి వెంకటరాజు గ్రామంలో ప్రతీ ఇంటికి తిరుగుతూ కరపత్రాలను పంచారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ ప్రెసిడెంట్ బి.విజయభాస్కర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

జగన్నాథపురంలో అన్నదానం

ప్రజాశక్తి -రౌతులపూడి

మండలంలోని దారా జగన్నాధపురం గ్రామంలో దేవీ నవరాత్రుల ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా గురువారం భారీ అన్నదానం నిర్వహించారు సుమారు వెయ్యి మంది యాత్రికులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మిరియాల చిట్టిబాబు, వైసిపి నాయకులు బుజ్జి, టిడిపి నాయకులు పల్లా సూరిబాబు కమిటీ సభ్యులు ఉన్నారు.

హైస్కూల్ పాత భవనం పరిశీలన

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం వేట్లపాలెంలో శిథిలావస్థకు చేరుకుని కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాత భవనాన్ని విద్యాశాఖ ఆర్‌జెడి నాగమణి గురువారం పరిశీలించారు. విద్యాశాఖ ఎస్ఎస్‌డి.సత్తిరాజు, కాకినాడ డిఇ బివివి.సత్యనారాయణ, ఎస్ఇ పిఆర్ డిఇ వి.భాస్కరరావుతో కలసి ఆమె పాఠశాల భవనాన్ని పరిశీలించి ఇంజినీరింగ్ సిబ్బందికి పలు ఆదేశాలు చేశారు. బిల్డింగ్ ప్లాన్ పరిశీలించి క్వాలిటీ శాంపిల్స్‌ను వెంటనే తీసి పరీక్షలకు పంపించి వాటి రిపోర్టులను అందించాలని ఆదేశించారు. నూతనంగా నిర్మిస్తున్న తరగతి గదుల పనులను పరిశీలించి పనులు త్వరితంగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ప్రధాన ఉపాధ్యాయుని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌జెడి వెంట సామర్లకోట ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, ఎంఇఒ శివరామకృష్ణయ్య, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు పి.అనూరాధ, పాఠశాల సిబ్బంది, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేత క్రికెట్ లవర్స్ జట్టు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మహారాణి కళాశాలలో వారం రోజులుగా జరుగుతున్న సానా సతీష్ బాబు క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీలు గురువారం సాయంత్రం ముగిశాయి. ఈ పోటీల్లో పెద్దాపురం పట్టణానికి చెందిన క్రికెట్ లవర్స్ జట్టు విన్నర్స్‌గా, ఆర్‌బి.పట్నం జట్టు రన్నర్స్‌గా నిలిచాయి. క్రికెట్ లవర్స్ జట్టు, ఆర్‌బి.పట్నం జట్టు మధ్య హోరా హోరీగా జరిగిన ఫైనల్స్ పోటీలో క్రికెట్ లవర్స్ జట్టు విజయం సాధించింది. గురువారం సాయంత్రం జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కెవివి.సత్యనారాయణ మాట్లాడుతూ ఔత్సాహిక క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. మరో ముఖ్య అతిథి ఎస్.శ్రీనివాస్ మాట్లాడుతూ మండల స్థాయిలో నిర్వహించిన ఈ పోటీల్లో 23 జట్లు పాల్గొన్నాయన్నారు. ఈ పోటీల్లో విజేతలు జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీల్లో పాల్గొంటారన్నారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99189

పలు కుటుంబాలకు చిక్కాల పరామర్శ

ప్రజాశక్తి -కరప

మాజీ మంత్రి, మాజీ ఎంఎల్‌సి చిక్కాల రామచంద్రరావు గురువారం పలు కుటుంబాలను పరామర్శించారు. టిడిపి సీనియర్ కార్యకర్త రొక్కాల నూకరాజు ఇటీవల అనారోగ్యానికి గురై మృతి చెందగా మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. వేములవాడకు చెందిన గ్రామ పార్టీ అధ్యక్షుడు నక్కా నాగేశ్వరరావు అత్తగారు సుంకర లక్ష్మి మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు దేవు వెంకన్న, పెంకే సోమరాజు తదితరులు ఉన్నారు.

జర్నలిజం పట్ల ఆసక్తి, సామాజికస్పృహ ఉన్నాయా?
మీరు విన్నదీ కన్నదీ పది మందితో పంచుకుందామనుకుంటున్నారా?
ప్రజాశక్తి
అయితే దరఖాస్తు పంపండి
దినపత్రికలో పనిచేసేందుకు క్రింది తెలిపిన కేంద్రాల్లో విలేకర్లు కావలెను
విలేకర్లు కావలెను
◆ రాజమండ్రి సిటీ ◆ రాజమండ్రి కార్పొరేషన్ ◆ రాజమండ్రి క్రైం
◆ కోరుకొండ ◆ రంగంపేట ◆ కిర్లంపూడి ◆ కాకినాడ కార్పొరేషన్
◆ కాకినాడ భానుగుడి ◆ పెద్దాపురం రూరల్ ◆ కిర్లంపూడి ◆ తుని
◆ తుని రూరల్ ◆ తొండంగి ◆ ప్రత్తిపాడు ◆ గొల్లప్రోలు
◆ పి.గన్నవరం ◆ ముమ్మిడివరం ◆ అల్లవరం ◆ రాయవరం
◆ కె.గంగవరం ◆ మలికిపురం ◆ సఖినేటిపల్లి ◆ అనపర్తి
◆ నిడదవోలు రూరల్
విలేకర్లకు అర్హత
ఇంటర్ ఉత్తీర్ణత, జర్నలిజం పట్ల ఆసక్తి, సమస్యల పట్ల అవగాహన
ఆసక్తి గలవారు పూర్తి వివరాలతో బయోడేటాను మెయిల్ చేయాలి
prajagodavari@gmail.com
సంప్రదించాల్సిన నెంబర్లు 92918 01804, 94900 99169

జైలును సందర్శించిన జడ్జి ప్రత్యూషకుమారి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ కె. ప్రత్యూష కుమారి గురువారం రాజమహేంద్రవరం కేంద్ర కారాగారాన్ని సందర్శించారు. కారాగారంలోని ఆసుపత్రిలో సదుపాయాలను పరిశీలించి ఖైదీల ఆరోగ్య పరిస్థితులను గురించి వైద్యుల ద్వారా తెలుసుకున్నారు. అనంతరం ఖైదీలతో మాట్లాడారు. కారాగారంలోని లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను సందర్శించి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నియమించిన కారాగార పారా లీగల్ వాలంటీర్లను ఉద్దేశించి ఖైదీలకు అందుబాటులో ఉండి, వారికి ఏ విధమైన న్యాయ సమస్యలు ఉన్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మాదక ద్రవ్యాల కేసుల్లో శిక్షలు తీవ్రంగా ఉంటాయని, అవి నాన్ బెయిలబుల్ నేరమని హెచ్చరించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి వివరించారు. మానసిక ఆరోగ్యం సరిలేని ఖైదీలను ఉద్దేశించి యోగా మరియు ధ్యానం చేయడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగు పరుచుకోవాలన్నారు. శిక్షాకాలం ముగిసిన తర్వాత తిరిగి కుటుంబ సభ్యులతో ఆనందంగా జీవించాలని తెలిపారు.

విద్యుదాఘాతానికి యువకుని మృతి

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలం పాతకోటలో గురువారం విద్యుదాఘానికి గురై యువకుడు మృతి చెందాడు. మరో యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. అయ్యప్ప స్వామి మాలలు వేసుకున్న యువకులు ఫ్లెక్సీలు కడుతుండగా ఆచంటలోవరాజు(23), చీకట్ల శివలకు ట్రాన్స్‌ఫార్మర్ తగిలింది దీంతో లోవరాజు షాక్‌కు గురై అక్కడికక్కడే మతి చెందాడు. గాయాలు పాలైన శివను ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో పాతకోటలో విషాదం నెలకొంది.

యానాం వార్తలు

మంజూరు ఉత్తర్వులను అందజేస్తున్న ఆర్ఎఒ మునిస్వామి, బ్యాంకు మేనేజర్

మత్స్యకారులకు రుణాలు

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి ప్రభుత్వం ప్రధానమంత్రి క్రెడిట్ రుణాలను బోటు యజమానులకు బ్యాంకుల ద్వారా మంజూరు చేయాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో వారికి రుణాలు మంజూరవుతున్నాయని ఆర్ఎఒ మునిస్వామి తెలిపారు. సావిత్రీనగర్ గ్రామానికి చెందిన బోటు యజమాని అరదాడి వీర బాబుకు కిసాన్ క్రెడిట్ రుణం రూ.1.60 లక్షలను ఇండియన్ బ్యాంకు యానాం శాఖ ద్వారా మంజూరు చేశారు. దీనికి సంబంధించిన మంజూరు ఉత్తర్వులను బ్యాంకు మేనేజర్ బి.మురళీకృష్ణ, ఆర్ఎఒ మునిస్వామి సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ అధికారి గొంతియ్య పాల్గొన్నారు.

నల్లచెరువు వద్ద అన్నదానం

ప్రజాశక్తి - యానాం

దేవీ నవరాత్రులు ముగింపును పురస్కరించుకుని స్థానిక నల్ల చెరువు వద్ద ఉన్న శ్రీ ఐశ్వర్యాంబిక ఆలయం వద్ద గురువారం అన్నదానం నిర్వహించారు. తొలుత కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానికులతో పాటూ, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హాజరయ్యారు.

బాబానగర్‌లో... దళితుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

సరిపల్లి పంచాయతీ బాబానగర్‌లో 40 దళిత కుటుంబాలకు చెందిన 200కు పైగా దళితులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ప్రజా సంఘాల మానవ హక్కుల వేదిక, పిడిఎస్‌యు నాయకులు డిమాండ్ చేశారు. గురువారం బాబానగర్‌లో నాయకులు పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగునీరు సక్రమంగా అందట్లేదన్నారు. ఓల్టేజ్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదన్నారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఫిర్యాదు చేసినప్పటికీ ఏమాత్రం స్పందన లేదన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలోని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసరావు, పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అంబాజీపేట మండలం, ఇరుసుమండ గ్రామానికి చెందిన అక్కిశెట్టి వి.ఎస్.హనుమాన్, తండ్రి: రామకోటి సుబ్రహ్మణ్యం పాస్‌పోర్టు పడిపోయినది. **పాస్‌పోర్టు నెం. F0680400,** ది.09-10-2023వ తేదీన ఇరుసుమండ మాగ్రామము నుండి అంబాజీపేట సెంటర్ జిరాక్సుకు వెళ్తున్న సమయంలో మార్గ మధ్యంలో నాపాస్‌పోర్టు పడిపోయినది. దొరికిన వారు ఈక్రింది అడ్రసుకు అందజేయగలరు.

అక్కిశెట్టి వి.ఎస్.హనుమాన్
తండ్రి: రామకోటి సుబ్రహ్మణ్యం, డో.నెం. 1-190,
రాజవీధి, రామాలయం దగ్గర,
ఇరుసుమండ, అంబాజీపేట మండలం,
డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.
సెల్: 97015 30094

దస్తావేజులు పడిపోయినవి

ముమ్మిడివరం మండలం, చిన కొత్తలంక గ్రామంకు చెందిన పొత్తూరి వెంకటపతి రాజు, తండ్రి: సత్యనారాయణరాజుకు చెందిన లాండ్ దస్తావేజులు పడిపోయినది. **దస్తావేజులు నెంబర్ 912/1982** జిరాక్స్ నిమిత్తము చిన కొత్త లంక నుండి ముమ్మిడివరంకు వచ్చుచుండగా మార్గ మధ్యలో పడిపోయినది. దొరికిన వారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

పొత్తూరి వెంకటపతి రాజు
తండ్రి: సత్యనారాయణరాజు, డో.నెం.3-25,
చిన కొత్తలంక, ముమ్మిడివరం మండలం,
డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా.
సెల్: 91826 77157

THE COURT OF HON'BLE XXVI ADDI CHIEF JUDGE CITI CIVIL. COURT AT: HYDERABAB O.P.N0.1046 OF 2021

BETW EEN :
Kemisetty Ramya. ...Petitioner
AND
M/s.Ramana Tours and Travels., Rep by R.V.V.Ramana Murthy. ...Respondent.
To,
1. Sk.M.Murthaza, S/o. Abdul Sattar, Occ:Driver of Bus Bearing No. AP -05-TL-1430, R/o.H.No. 2-46A, Pothavaram Village, P.Gannavaram Mandal, East Godavari Dist. Andhra Pradesh. ...R3
Please Take Notice that the above OP is filed against you and others for grant of Compensassion the Hon'ble court posted above case on 02-11-2023 at 10.30am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.
(BY ORDER OF COURT)
M/s.P.Chandra Mouli, Advocate
H.No.8-1-58/5, Bangaru Enclave, Karmanghat, Hyderabad.

THE COURT OF HON'BLE XXVI ADDI CHIEF JUDGE CITI' CIVIL COURT AT:HYDERABAB O.P.N 390 OF 2023

BETWEEN,
CH.Varakumar ...Petitioner
AND
M/s. Ramana Tours and Travels., Rep by R.V.V.Ramana Murthy. ...Respondent.
To,
1. M/s. Ramana Tours and Travels, Prop R V V Ramana Murthi, Occ:Business/Qwner of Bus bearing No. AP-05-TL-1430, Rlo.H.No.2-209,Edarapalli Village, Amalapuram mandal, East Godavari Dist, Andhra Pradesh. ...R1
2. Sk.M.Murthaza, S/o.Abdul Sattar, Occ:Driver of Bus Bearing No.AP -05-TL-1430, R/o.H.No.2-46A, Pothavaram Village, P.Gannavaram Mandal, East Godavari Dist. Andhra Pradesh. ...R3
Please Take Notice that the above OP is filed against you and others for grant of Compensassion the Hon'ble court posted above case on *07*-11-2023 at 10.30am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.
(BY ORDER OF COURT)
M/s.P.Chandra Mouli, Advocate
H.No.8-I-58/5, Bangaru Enclave, Karmanghat, Hyderabad

KAKINADA URBAN DEVELOPMENT AUTHORITY
Short 'e' procurement tender notice
Notice No. KAUDA/ENG/2023-24/18 **dated: 26-10-2023**
Online tenders are invited through e-procurement platform for 05 works of value Rs. 93.75 lakhs at beach park Kakinada. Bid document is available at www.eprocurement.gov.in from 27-10-2023, 10.00 AM. Cell: 62811 58881.
Vice Chairman
KAUDA, Kakinada